


## రీసర్వే కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** జిల్లాలో మొదటి విడతగా 200గ్రామాలకు చెందిన విలేజ్ సర్వేయర్లకు, వీఆర్వోలకు క్షేత్రస్థాయిలో సర్వేచేయుటకు వినియోగించే కిట్లను జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జెసి డికే.బాలాజీ, ఆర్డీఓ కనకనరసారెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్‌తో కలసి రీసర్వే కిట్లను విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలకు పంపిణీ చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్లో రీసర్వే కిట్లని పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ కిట్‌లో రీసర్వేకు ఉపయోగపడే సుమారు రూ.2500ల విలువచేసే ఉపకరణాలు బ్యాగు, మెడికల్ కిట్టు, బూట్లు, వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిల్, బుక్ తదితరాలు మొదటి విడతగా 200 మందికి పంపిణీ చేస్తున్నామని వీటిని రీసర్వే విధులకు హాజరయ్యే విలేజ్ సర్వేయర్లు వీఆర్వోల సౌకర్యార్థం వీటిని వినియోగించుకోవాలని తెలిపారు. రీసర్వే పూర్తి అయిన భూములలో హద్దురాళ్ళను నాటడం వేగవంతం చేయాలని సర్వే అధికారులను ఆదేశించారు. సర్వే డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి**



ఎన్నికల విధుల సక్రమంగా నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** ఎన్నికల విధులలో అధికారులు తహశీల్దార్లు ఎన్నికల నియమావళి తప్పనిసరి పాటించాలని చిన్న పొరపాటుకు కూడా తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జెసిలు, డిఆర్‌ఓలతో వర్చువల్ విధానంలో మండలి ఎన్నికల నిర్వహణపై సమీక్షించగా జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జెసి డికె.బాలాజీ, డిఆర్‌ఓ శ్రీనివాసరావు, ఆర్‌డిఓలు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యుషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించే మెటీరియల్ లను చెక్‌లిస్టు ఆధారంగా పంపాల్సి ఉంటుందని అన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యుషన్ సెంటర్లలో లైటింగ్ ఏర్పాట్లు చూడాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు సిబ్బందికి మార్చి 1,9తేదీలలో రెండుసార్లు శిక్షణ ఇవ్వాలని ఈ శిక్షణ బాధ్యతలు రిటైర్డ్ జెసి విఆర్.చంద్రమౌళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండ రామిరెడ్డి పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ ఉండాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను మరోసారి పరిశీలించి పెయింటింగ్ వంటివి చూడాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు అందితే 24గంటల లోపు ఎన్నికల కమీషన్‌కు ఆఫిర్యాదులకు సమాధానాలతో పాటు అందించాల్సి ఉంటుందని సూచించారు. ఈనెల 23నాటికి నామినేషన్ల స్వీకరణ ఆఖరు రోజని ఆరోజుకి ఎన్నికల కమీషన్ సూచించిన విధంగా పెండింగ్ లేకుండా క్లెయిముల పరిష్కారం జరగాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఓలు కనకనరసారెడ్డి, కిరణ్ కుమార్, రామారావు, చంద్రముని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, తహశీల్దార్లు హాజరయ్యారు.

# కనీస వేతనం రోజుకి రూ.700లు పెంచాలి

**జగనన్న ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి**



ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

**ప్రజాశక్తి - క్యాంపస్:** జగన్ అన్న ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ కళాశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ లేబర్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అగ్రికల్చర్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కాంటాక్ట్ లేబర్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కనీసం వేతనం ఇవ్వడం లేదన్నారు. ఒకరోజు వేతనం రూ.340లు ఇస్తున్నారు. కానీ లేబర్ యాక్ట్ ప్రకారం రూ.750లు ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ వాటిని ఇవ్వడం లేదన్నారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్తున్నప్పటికీ కూడా ఒక్క ప్రభుత్వ ఆఫీసుల్లో కూడా అవి అమలు జరగడం లేదని ఆక్రోశించారు. మహిళలు అనేక రకాలుగా కష్టపడుతున్నప్పటికీ వాళ్లకి ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. వాళ్ళ జాతీయ పండుగలు సందర్భంగా కూడా సెలవులు ప్రకటించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే వాళ్ళ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై పరిష్కరించాలని కోరుతూ డిఆర్‌ఏకి వినతిపత్రం ఇచ్చారు. తన పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటిని కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు, డివైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గండికోట నాగ వెంకటేష్, వెటర్నరీ యూనివర్సిటీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబాబు, ఆర్.లక్ష్మి, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె.సుమన్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అవినిగడ్డ పద్మజ, అగ్రికల్చర్ యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షురాలు చంద్రమ్మ, సుబ్రహ్మణ్యం, మదన్, రాధా, రమాదేవి, ప్రసాద్, మునిలక్ష్మి, నాగరత్న, జ్యోతి, సుశీల, సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**రేణిగుంట విమానాశ్రయం**

## పెండింగ్ అంశాలపై సమీక్ష

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** రేణిగుంట విమానాశ్రయానికి చెందిన భూసేకరణ, వాటి నష్టపరిహారం చెల్లింపు, సంబంధిత భూమిని విమానాశ్రయ అధికారులకు అప్పగించే దిశలో వివిధ దశలలో కోర్టులో ఉన్న అంశాలపై సకాలంలో స్పందించి కౌంటర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశాల మేరకు జిపిను సంప్రదించి తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి జెసి డీకే.బాలాజీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయం కొరకు 3.4ఎకరాల సంబంధిత భూసేకరణ కొరకు శ్రీకాళహస్తి ఆర్డిఓ నిబంధనల మేరకు తగుచర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. అలాగే విమానాశ్రయం పరిధిలో ఉన్న హైమాస్ట్ ట్రాన్స్మిషన్ టవర్స్‌ను అక్కడ నుండి తొలగించుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత ఏపీ ట్రాన్స్కో, కెఈఐ అధికారులకు సూచించారు. షిఫ్టింగు కొరకు 90.22 కోట్లకు ప్రతిపాదనలు పంపగా 37.99కోట్లు సంబంధిత ఏజెన్సీలకు విడుదల చేయబడి మిగిలిన 52.23కోట్లు తొందరలోనే విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని, హై మాస్ట్ టెన్షన్ టవర్ల షిఫ్టింగ్ కార్యక్రమం త్వరితగతిన చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రేణిగుంట విమానాశ్రయం అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి నేషనల్ హైవే పిడి.హరికష్ణ ఏర్పేడు తహశీల్దార్ ఉదయ్ సంతోష్, రేణిగుంట తహశీల్దార్ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

**మాతా శిశు మరణాలు**

## జీరో స్థాయికి తీసుకురావాలి

**ప్రజాశక్తి- తిరుపతిటౌన్:** జిల్లాలో మాతాశిశు మరణాలు జీరోస్థాయికి రావాలని వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖలు వైద్యం అందించడంలో, పోషకాహారాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ప్రసూతి మరణాల నిఘా, ప్రతిస్పందన (ఎండిఎస్‌ఆర్) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వైద్యఅధికారులతో ప్రసూతి మరణాలకు సంబందించిన వారి కుటుంబీకులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత డిసెంబర్ మాసంలో జరిగిన రెండు మాత మరణాలు, ఐదు శిశుమరణాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖకు కొన్ని వేలకోట్లు ఖర్చుచేస్తున్నదని బాధ్యతతో వైద్యశాఖ గర్భిణీలకు వైద్యం అందించడంలో శ్రద్ధకనబరచాలని, మహిళా శిశు సంక్షేమశాఖ పోషకాహార లోపాలు ఉన్న గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం అందించడం, ఇరాన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సరైన సమయానికి వాడేలా చూడాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. శిశుమరణాల నివారణకు వైద్య అధికారులు, శిశు సంక్షేమశాఖ అంగన్వాడీలు, ఎఎన్ఎంలు, ఆశాలు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు త్వరలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఈసమీక్షలో కమిటీ కన్వీనర్ డిఎంహెచ్ఓ శ్రీహరి, డిసిహెచ్ఎస్ ప్రభావతి, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థసారథిరెడ్డి, డిఐఓ శాంతకుమారి, చిన్నపిల్లల ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ, ఎండిఆర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ప్రసన్నా టాగూర్, సిడిపిఓ పద్మజ, 108 సర్వీసెస్ పవన్ కుమార్, పిహెచ్‌సి డాక్టర్లు, మాతశిశు మరణాలు జరిగిన కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు

**కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్**

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్, ఎర్రచందనం, ఇసుక, మైన్స్, భూ మాఫియా పాలన సాగిస్తోందని చెప్పారు. వైసీపీని ప్రజలు నమ్మడం లేదని, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణత్యాగాల నుంచి వచ్చిన పార్టీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్ద విప్లవాన్ని సష్టించబోతోంది. కాంగ్రెస్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్ లాంటిదన్నారు. ఎంతోమంది నాయకులు, కార్యకర్తలను తయారు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కి ఉన్నదని, ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కూడా కాంగ్రెస్ నుంచి తయారై, నాయకులుగా ఎదిగారన్నారు. 100 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఇది ప్రజల్లో వచ్చిన మార్పు అన్నారు. వచ్చే ఎన్నికల్లో 20 మంది మంత్రులు ఓడిపోవడం సహా, వైసిపి ప్రభుత్వం కనుమరుగవడం ఖాయమన్నారు. సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి మేయప్పన్, పిసిసి ఉపాధ్యక్షులు జంగా గౌతమ్, పిసిసి ఉపాధ్యక్షుడు రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ లీగల్ సేల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రవి, పంటా శ్రీనివాసులురెడ్డి, పూల చంద్రశేఖర్, తేజోవతి, శాంతి యాదవ్, పూతలపట్టు ప్రభాకర్, యార్లపల్లి గోపిగౌడ్, రాంభూపాల్‌రెడ్డి, ప్రమీలమ్మ పాల్గొన్నారు.

## సొసైటీ ఫర్ ప్లాంట్ రీసెర్చ్ ఫెలోగా డాక్టర్ దివ్య

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని బయోకెమిస్ట్రీ విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బిజె.దివ్యకి సొసైటీ ఫర్ ప్లాంట్ రీసెర్చ్ ఫెలో అవార్డు 2023 సంవత్సరానికి రావడం జరిగిందని ఆ విభాగాధిపతి ఆచార్య ఎస్‌డిఎస్.మూర్తి వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిజె.దివ్య ఇటీవల పాండిచ్చేరిలో విశ్వవిద్యాలయంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ పాండిచ్చేరి చాప్టర్, సొసైటీ ఫర్ ప్లాంట్ రీసెర్చ్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సదస్సులో ఈఅవార్డుకు ఆమె ఎంపికైందని వెల్లడించారు. ప్లాంట్ పరిశోధన విభాగంలో ఆమె సమర్పించిన ఆర్టికల్ ఉన్నతంగా ఉందని తద్వారా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. ఎస్పిఆర్ ప్రెసిడెంట్ హన్సిలాల్, సెక్రెటరీ సుబోద్, సెక్రెటరీ ఎస్డీఎస్ మూర్తి, చేతుల మీదుగా ఈఅవార్డును ఆమె అందుకున్నట్లు వెల్లడించారు. విభాగంలో ఉత్తమ పరిశోధనకు ఈ అవార్డు ఎంపికైన దివ్యను విభాగాధిపతి ఆచార్య ఎస్ డిఎస్ మూర్తి, అధ్యాపకులు ఆచార్య కే.త్యాగరాజు, సిహెచ్ అప్పారావు, ఓవిఎస్ రెడ్డి, ఎం.బాలాజీ, అకాడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

# ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ

**కోర్సును ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు: టీటీడీ జేఈవో సదా భార్గవి**




సమావేశంలో మాట్లాడుతున్న జేఈవో

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** కోవిడ్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టీటీడీ జేఈవో సదా భార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల 2022-23 బ్యాచ్ నూతన విద్యార్థులకు 15రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జేఈవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదాభార్గవి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత విద్యనభ్యసించడం విద్యార్థుల పూర్వజన్మ సుకతమన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలని అన్నారు. ఎంబిబిఎస్ సీటు వదులుకుని ఆయుర్వేద వైద్యకోర్సులో చేరుతున్న వారు చాలామంది ఉన్నారని ఆమె తెలిపారు. భారతీయ సనాతన వేదాలతో మిళితమై ఉన్న ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచమంతా ఆదరిస్తోందన్నారు. కోవిడ్ సోకిన వారు, కోవిడ్ సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించిన వారు ఆయుర్వేద కషాయాలు, మందులు వాడిన విషయం అందరికీ తెలుసునన్నారు. భారతీయుల వంటిల్లే పెద్ద వైద్యాలయమని ఆమె చెప్పారు. సామాజిక, వాతావరణ మార్పుల వల్ల జనానికి అనేక జబ్బులు వస్తున్నాయని, వీటిని పూర్తిగా నయం చేయడం, రాకుండా చేయగలిగే శక్తి ఆయుర్వేదానికి ఉందని జేఈవో వివరించారు. ఆయుర్వేద వైద్యం సమాజానికి ఎలా ఉపయోగపడుతుందో అర్థం చేసుకుని దాన్ని జనంలోకి తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. టీటీడీ ఆయుర్వేద కళాశాలకు 40సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కళాశాలలో సెమినార్ హాల్ నుంచి అవసరమైన అన్ని వసతులు అభివద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామన్నారు. 15 రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయుర్వేద కళాశాలను ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకష్ణ, ఆయుర్వేద ఆసుపత్రిని సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ చక్కగా నిర్వహిస్తున్నారని జేఈవో అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ కష్ణ కళాశాల ప్రగతి, ఇక్కడి విద్యార్థులు సాధించిన విజయాలు, అందుకున్న ఉన్నతస్థానాల గురించి వివరించారు. ఆసుపత్రి అభివద్ధి, నిర్వహణపై సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ సుందరంతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చర్యలు



రహదారి ప్రమాదాల నివారణపై మాట్లాడుతున్న డిఆర్‌ఓ శ్రీనివాసరావు

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, యాక్సిడెంట్లలో గాయపడిన క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ లోపు ఆసుపత్రులలో చేర్పించి ప్రాణాలు కాపాడడం మన అందరి భాధ్యత అని, రహదారి ప్రమాదాలలో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నదని, ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, మతుల సంఖ్య తగ్గించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో డిఆర్‌ఓ సమీక్షిస్తూ యాక్సిడెంట్ల నివారణ చర్యల పై నేషనల్ హైవే, ఆర్అండ్‌బి అధికారులు హెల్త్, పోలీస్, రవాణాశాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను, మరణాలను నివారించుటకు అన్ని శాఖల సమన్వయంతోనే సాధ్యమన్నారు. ఎంఆర్ పల్లి ఏర్పేడు శ్రీకాళహస్తి, చిల్లకూరు గూడూరు తదితర ఎన్‌హెచ్ 16, ఎన్‌హెచ్ 71 ఎన్‌హెచ్ 205 రహదారులలో ప్రమాదకర మలుపులు వద్ద భద్రతా పరమైన సైన్ బోర్డులు, అవసరమైన చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలలో చాలామందికి రహదారి నియమావళిపై అవగాహన లేకపోవడం, డ్రైవర్ల అవగాహన లోపం, బాధ్యత రాహిత్యం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాత్రివేళ జాతీయ రాష్ట్ర రహదారులపై ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నిలపరాదని అన్నారు. తప్పనిసరిగా అన్ని వాహనాల వెనుక వైపున రేడియం స్టిక్కర్ ఏర్పాటు చేసుకునేలా సంబంధిత రవాణా శాఖ, పోలీసు అధికారులు చూడాలన్నారు. ఎన్‌హెచ్ సాంకేతిక ప్రమాణాలను అధికారులు తప్పక అమలు చేయాలని సూచించారు. టోల్గేట్ సమీపంలో డ్రైవర్లు రాత్రి సమయంలో సేదతీరే విధంగా సుమారు 5 ఎకరాలు భూమిని గుర్తించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ సమారిటన్ స్కీం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో గోల్డెన్ హవర్ లో ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసి ఆసుపత్రులకు తరలించిన వారికీ ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించబడుతుందని, ప్రతిపౌరుడు భాధ్యతతో వ్యవహరించి ప్రమాద బాదితులకు అండగా నిలవాలని తెలిపారు. లీలా మహల్ నుండి కరకంబాడి రోడ్డు మార్గంలో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటా 20శాతం రహదారి ప్రమాదాలను తగ్గించే దిశలో చర్యలు ఉండాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఈఅంశంపై ఉన్నతస్థాయిలో సమీక్ష చేస్తున్నారని కమిటీకి వివరించారు. ఎన్‌హెచ్‌పిడి హరికృష్ణ, ఆర్డీవోలు కనక నరసారెడ్డి, రామారావు, ట్రాఫిక్ డిఎస్పి కాటమరాజు, జిల్లా ఆర్ అండ్‌బి అధికారి సుధాకర్‌రెడ్డి, రవాణాశాఖ ఎంవిఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఎన్‌హెచ్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ఓలా ఎలక్ట్రిక్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం




**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్, తిరుపతి, కాకినాడలో తన డీ2సీ అడుగుజాడలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. తిరుపతిలోని ఎయిర్ బైపాస్ రోడ్, ఎస్‌టివి నగర్, కాకినాడ జవహర్ స్ట్రీట్‌లో రెండు కొత్త ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను సంస్థ ప్రారంభించింది. దేశంలోని అన్ని ప్రధాననగరాల్లో ఇటువంటి 200 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. మార్చి 2023 నాటికి కంపెనీ తన ప్రస్తుత నెట్‌వర్క్‌ను 500 అవుట్‌లెట్లకు విస్తరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. అన్ని సేవలను ఒకేచోట అందించాలన్న లక్ష్యంతో, ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లలో ఈవీ ఔత్సాహికులు ఓలా అందుబాటులోకి తీసుకు వచ్చిన ఈవీ సాంకేతికత వివరాలు తెలుసుకునేందుకు, వాటి పనితీరును సొంతంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఓలా వరుసగా ఐదు నెలల పాటు ఈవీ 2వీలర్ల సేల్స్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉండడంతో పాటు దేశ వ్యాప్తంగా 2,00,000 కన్నా ఎక్కువ మంది వినియోగదారులను కలిగి ఉంది. ఓలా ఇటీవలే 'ఓలా కేర్' సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది తన సర్వీస్ నెట్‌వర్క్‌కు 360 డిగ్రీల యాక్సెస్‌ను అందిస్తుంది. ఇది వినియోగదారులకు వారి ఇంటి వద్ద లేదా వారికి సమీపంలోని ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లలో అందుకునేందుకు అనుమతిస్తుంది. ఓలా కేర్, ఓలా కేర్‌ం సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా, కస్టమర్‌లు ఇంట్లో ఉన్నా లేదా మారుమూల ప్రాంతంలో ఉన్నా సమగ్రమైన సేవ, సహాయ కవరేజీని కూడా కంపెనీ అందిస్తుంది. వినియోగదారులు ఇప్పుడు ఎస్ 1, ఎస్ 1 ప్రో రెండింటికీ ఓలా కేర్ సబ్‌స్క్రిప్షన్‌పై 50శాతం వరకు తగ్గింపును పొందుతారు. విభిన్నశ్రేణి అవసరాలతో వినియోగదారులకు సేవలందిస్తూ, ఓలా ఇటీవల తన ఎస్ 1 పోర్ట్‌ఫోలియోను 6 మోడళ్లకు విస్తరించింది. ఇందులో 2 కిలోవాట్, 3 కిలోవాట్ మరియు 4 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌లు ఉండగా, ఓలా ఎస్ 1 ఎయిర్‌లో కొత్తవేరియంట్‌లు వరుసగా రూ.84,999, రూ.99,999, రూ.109,999 ధరలతో ఆకర్షణీయంగా ఉన్నాయి. అదనంగా, ఓలా ఎస్1 సరికొత్త వేరియంట్ 2 కిలోవాట్ బ్యాటరీని కలిగి ఉండగా, రూ.99,999 ధరలో లభిస్తుంది. మార్చి 2023 నుంచి డెలివరీలు ప్రారంభమయ్యే షెడ్యూల్‌తో కొత్త వేరియంట్ కొనుగోలు విండో ఇప్పటికే ప్రారంభమైంది. ఓలా ఎస్ 1 ఎయిర్ కోసం రూ.999 చెల్లించి బుక్ చేసుకునేందుకు రిజర్వేషన్లు ప్రారంభం కాగా, కొనుగోలు విండో, టెస్ట్ రైడ్‌లు, డెలివరీలు జూలై 2023 నుంచి ప్రారంభమవుతాయి.

**జూనోసెస్ నియంత్రణ కోసం**

## నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రామ్

**స్విమ్స్ డైరెక్టరు డాక్టర్ వెంగమ్మ**

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** జూనోసెస్ నియంత్రణ కోసమే నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టరు డాక్టరు బి.వెంగమ్మ తెలిపారు. స్థానిక స్విమ్స్ కమ్యూనిటీహాల్‌లో క్లినికల్ వైరాలజీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో రాష్ట్రస్థాయి జూనోసెస్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్నిసార్లు జంతువులు హానికరమైన సూక్ష్మక్రిములను తీసుకొస్తాయని, దీని ద్వారా ప్రజలకు అనారోగ్యానికి కారణమయ్యే సూక్ష్మక్రిములను జూనోటిక్ వ్యాధులు, జూనోసెస్ అంటారు. జూనోటిక్ వ్యాధులు వైరస్‌లు, బ్యాక్టీరియా పరాన్నజీవులు, శిలీంద్రాలు వంటి హానికరమైన జర్మ్ ద్వారా సంభవిస్తాయన్నారు. ఈ సూక్ష్మక్రిములు మనుషులు, జంతువుల్లో అనేక విధాలుగా అనారోగ్యాలను కలిగిస్తాయని, తేలికపాటి నుండి తీవ్రమైన అనారోగ్యం, మరణం వరకు కూడా జూనోటిక్ వ్యాధి తీసుకెళ్లుతుందన్నారు. జంతువ్యాధుల నియంత్రణలో సాధించిన అద్భుతమైన ఫలితాలు, ముఖ్యమైన జూనోసెస్ నిర్మూలన, నిఘా, పరిశోధనలో వెటర్నరీ సర్వీసెస్ ప్రాముఖపాత్ర వహించడానికి అనుమతించబడ్డాయని తెలిపారు. జూనోసెస్ ఉనికి, పశు వైద్యం, వైద్యం ప్రజారోగ్యం, ఇతర ప్రభుత్వ సేవలు, ఇతర సంస్థల మధ్య సమర్ధవంతమైన, ప్రభావితమైన ఇంటర్ సెక్టోరల్ సహకారం వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జూనోసెస్ నియంత్రణకు కీలకమైనదని తెలిపారు. కోవిడ్ సమయంలో క్లినికల్ వైరాలజి, పాథాలజి విభాగాలు చాలా ముఖ్యప్రాత్ర వహించాయని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉషాకళావత్, డాక్టరు అజిత్ షెవాలే, డాక్టరు రమేష్‌బాబు, డాక్టరు నారాయణ, ఎస్‌వి జ్యూపార్కు క్యూరేటర్ సి.సెల్వం, జి.సునీత, డిఎంహెచ్‌ఓ డాక్టరు యు.శ్రీహరి, డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టరుల నాగరాజ్, అంజూవర్మ, బివిఎల్ నారాయణ, రత్నకుమారి, ఎన్.సునీత, ఆవుల ప్రసాద్, వంశీ, రవిప్రభు, కిరణ్‌కుమార్ నాయక్, రమ్య, శ్రీవాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు

**మహతిలో వేడుకగా బహుమతుల ప్రదానోత్సవం**

**ప్రజాశక్తి- తిరుపతి సిటీ:** టీటీడీ ఉద్యోగుల వార్షికక్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి మహతి కళాక్షేత్రంలో వేడుకగా జరిగింది. సంక్షేమ విభాగం డెప్యూటీ ఈఓ స్నేహలత ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా స్నేహలత మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని అధిగమించడానికి, శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుండి 19వ తేదీ వరకు ఉద్యోగులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడల్లో విజయం సాధించిన ఉద్యోగులకు ఆమె అభినందనలు తెలియజేశారు. అంతకుముందు టీటీడీ ఉద్యోగుల పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉద్యోగులకు మొత్తం 1062 బహుమతులు ఉండగా, 483 మంది ప్రథమ, 481 మంది ద్వితీయ, 98 మంది తతీయ బహుమతులు అందుకున్నారు. వివిధ విభాగాల క్రీడా పోటీల్లో 991 మంది ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 586 మంది పురుషులు, 324 మంది మహిళా ఉద్యోగులు, 70 మంది సీనియర్ అధికారులు, 11 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు. క్రీడా పోటీల్లో క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించినందుకు గాను టీటీడీ ఉద్యోగి చీర్ల కిరణ్ కు రూ.60వేల విలువైన క్రికెట్ బ్యాట్‌ను డెప్యూటీ ఈవో స్నేహలత అందజేశారు. అంతకుముందు టీటీడీ వార్షిక క్రీడాపోటీల నివేదికను శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఉషారాణి వివరించగా, తెలుగు విభాగాధిపతి డా.క్రిష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఈలు జగన్మోహన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, మల్లిఖార్జున ప్రసాద్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ, ఎస్వీడబ్ల్యు డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహదేవమ్మ, ఎస్వీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి దేవి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాలువ పనులు పూర్తి చేయాలని వినతి

**ప్రజాశక్తి- తిరుపతి టౌన్:** పెద్దకాపు లేఅవుట్‌లో గత ఏడాది కాలువలు నిర్మాణానికి పనులు చేపట్టారని, ఇంతవరకు పూర్తి చేయలేదని తక్షణమే వాటి పనులు చేయాలని కమిషనర్ అనుపమ అంజలికి పెద్దకాపు లేఅవుట్ ప్రజలు వినతిపత్రం అందజేశారు. సోమవారం కమిషనర్ అనుపమ అంజలి ఛాంబర్‌లో పెద్దకాపు లేఅవుట్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ హేమంత్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు పెద్దకాపు లేఅవుట్ సమస్యల గురించి తెలియజేశారు. ఏడాది కాలం నుంచి పెద్దకాపు లేఅవుట్ ప్రజలు రాకపోకలు ఇబ్బందులుగా ఉన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడడమే కాకుండా ద్విచక్రవాహనాలు పాదాచారులు కిందపడి గాయాల పాలవుతున్నాయని కనుక వెంటనే కాలువ పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కమిషనర్ అనుపమ అంజలి స్పందించి వెంటనే కాలువ పనులు పూర్తిచేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సామంచి శ్రీనివాస్, పెద్ద కాపులు లేఅవుట్ వాసులు ఉన్నారు.

**సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 మేరకు**

## భ్రుతి చెల్లించాలి: కలెక్టర్

**ప్రజాశక్తి- తిరుపతిటౌన్:** సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 అమలుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత దివ్యాంగులు, వయోవద్ధులశాఖ ఎడి శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వారికి అందిన అర్జీదారుల పిటీషన్లను పరిశీలించి సంబంధిత కుటుంబసభ్యులతో వాదనలు విని పలు సూచనలు చేశారు. ఒరిస్సా వాసులు తన కుమారుడు బిక్రం ఉపాధ్యాయ తన జీవనానికి జీవన భ్రుతి చెల్లించాలని కోరిన మేరకు హరేకష్ణ ఉపాధ్యాయకు నెలకు రూ.3200లు అందించాలని ఉత్తర్వులు జారీచేశారు. నాయుడుపేట మండలం పుదూరు గ్రామానికి చెందిన జయరామయ్య తన ఆస్తి విషయమై కుమార్తె, మనవళ్ళు తీసుకుని సరిగా చూడడం లేదని ఇచ్చిన పిటీషన్ మేరకు సివిల్ కేసుగా దీనిని గూడూరు ఆర్‌డిఓ పరిశీలించి తగు న్యాయం చేయవలసినదిగా ఆదేశాలను జారీ చేశారు.

## జీతాల కోసం పారిశుద్ధ్య కార్మికుల వినతి




**ప్రజాశక్తి -గూడూరు :** గూడూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత మూడునెలలుగా కమిషనర్ జీతాలు ఇవ్వకపోవడంతో సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో గూడూరు మున్సిపాలిటిలో పారిశుద్ధ్య కార్మికులు ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. తమకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు. తిరుపతి జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, ఆర్ శ్రీనివాసులు, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, యస్. ముత్యాలయ్య, తిరుపతి జిల్లా సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి. రమణయ్య, గూడూరు పట్టణ మున్సిపల్ సంఘం కార్యదర్శి డి. కోటి, కమిటి సభ్యులు బి.మురళి, పి.పెంచల ప్రసాద్, టి. రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్వినియోగానికి పాల్పడిన అధికారులను తొలగించాలి




**ప్రజాశక్తి-క్యాంపస్:** ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వీసీనీ తక్షణమే విధుల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం లో భాగంగా సోమవారం యూనివర్శిటీ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో అధికారులు వైసిపి బలపరుస్తున్న నేతలకు మద్దతుగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారని, ఈ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై హత్యాయత్నం, మరిన్ని తప్పుడు కేసులను అనంతపురం, విశాఖపట్నం లో నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలపై మోజు ఉంటే ప్రభుత్వ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీ అభ్యర్థులుగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఎస్‌సీ ఈఆర్‌టి డైరెక్టర్, కడప ఆర్ జె డి అధికార పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి ప్రజాబలాన్ని నిరూపించుకోవాలని సవాల్ చేస్తున్నట్టుగా తెలిపారు. ఇప్పటికే ఆర్జేడి వ్యవహరిస్తున్న తీరుపై ఎన్నికల కమిషన్ విచారణ జరుపుతున్న బరితెగించి వ్యవహరిమంచడం దుర్మార్గం పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా విశాఖ దశపల్ల హోటల్ లో ప్రయివేట్ డిగ్రీ కళాశాలలతో సమావేశం నిర్వహించి అక్కడికి ప్రజా సంఘాల నాయకులు చేరుకోగానే దొడ్డి దారిలో పరిగెత్తుకుంటూ వెళ్లిపోయారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, ఆఫీస్ బేరర్స్ అక్బర్, హరిత, నాయకులు పథ్వి, శివ, మౌనిక, సునీల్, రంజిత్, హరీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీకల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**ప్రజాశక్తి-క్యాంపస్:** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. సాయంత్రం 6 గంటలకు ఆలయంలో బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, కంకణ బట్టర్ బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## భూములు కేటాయించాలని గిరిజనుల వినతి



**ప్రజాశక్తి-ఓజిలి:** గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ భూములు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సిపిఎం పార్టీ నాయకులు చాపల.వెంకటేశ్వర్లు, బి.గోపాల్, గిరిజనుల ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ లాజరస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కుందాం పంచాయతీ కుందాం రాచపాలెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పూర్వీకుల కాలం నుంచి గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయని. ఇక్కడ నివసించే గిరిజన కుటుంబాలకు జీవనోపాధి లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులను నెలకొన్నాయని.. నెలకు సరిపడే పనులు లేక గిరిజన కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నారని వాపోయారు. తహశీల్దార్ లాజరస్‌కు సమస్యలపై వినతిపత్రం అందించారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నందమూరి వారసుడికి ఘన నివాళి



**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:** మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మావిళ్లపాటి సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో సినీ నటుడు నందమూరి తారకరత్నకు సంతాపం తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు మునిరాజా, సభ్యులు దిలీప్, మణి, ఉషారాణి, సుబ్బారావు, గోపి బాబు, శీను, గోవర్ధన్, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, వీర రాఘవులు, గౌస్ బాషా, పెంచలయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**పెళ్లకూరు:** కొత్తూరులోని టీడీపీ కార్యాలయం ఎదుట సోమవారం స్వర్గీయ నందమూరి తారకరత్నకు మండల టిడిపి అధ్యక్షుడు సంచి కృష్ణయ్య , మండల నాయకులు, కార్యకర్తలు కలిసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి , యుగంధర్, రమణయ్య, మురళినాయుడు, దామోదంనాయుడు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యం.. అక్రమ వ్యాపారం..!

- పెట్రోల్ బంకుల్లో చేతివాటం
- వినియోగదారుల జేబులకు చిల్లు
- పట్టించుకోని అధికారులు



**ప్రజాశక్తి-నాయుడుపేట:** నాయుడుపేట పట్టణంలో కొందరు పెట్రోల్ బంకుల నిర్వాహకులు తమ చేతివాటం ప్రదర్శిస్తూ వాహన చోదకులను దోచుకుంటున్నారు. నాయుడుపేట పట్టణం చుట్టుపక్కల సుమారు పదికి పైగా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్నారు. కొందరు పెట్రోల్ బంకుల నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా వాహన చోదకులను దోచుకోవడం పరిపాటిగా మారింది. నెల్లూరు, తిరుపతి, చెన్నై పట్టణాలకు కూడలి ప్రాంతమైన నాయుడుపేటలో నిత్యం వేలాది వాహనాలు పెట్రోల్ నింపుకోవడం జరుగుతుంది. ఇదే అదునుగా భావించిన కొందరు పెట్రోల్ బంకుల నిర్వాహకులు వాహన చోదకుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. నాయుడుపేటలో నిత్యం వేల లీటర్ల పెట్రోల్ అమ్మకం జరుగుతోంది. లీటర్ పెట్రోల్ రూ.112 లకు విక్రయిస్తూ కొందరు పెట్రోల్ బంకు నిర్వాహకులు లక్షలు దోచుకుంటున్నా అధికారులకు పట్టించుకోకపోవడం దారుణం. పెట్రోలు నింపే గన్ను వాహనం ట్యాంకులో పెట్టిన వెంటనే నాలుగు నుంచి 11 పాయింట్లతో ప్రారంభమై పెట్రోల్ నింపుతున్నారు. ఒకటి రెండు పాయింట్లన్నవి ఎప్పుడు కనిపించవు దీంతో వాహన చోదకులు సుమారు 11 పాయింట్ల వరకు పెట్రోల్ నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు పెట్రోల్ బంకుల నిర్వాహకులు పెట్రోల్‌లో ఏకంగా నీరు కలిపి విక్రయిస్తూ పట్టుపడ్డ సంఘటనలూ నాయుడుపేటలో లేకపోలేదు. వారిపై ఎటువంటి చర్యలు చేపట్టారో తెలియకుండానే ఆ విషయం మరుగున పడిపోయింది.

**తూతూమంత్రంగా చర్యలు**

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తూతూమంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. గతంలో పెట్రోల్ నింపే మిషన్లలో ఎలక్ట్రానిక్ సిప్‌లు అమర్చి పెట్రోల్ తక్కువ పడుతూ పట్టుబడిన సంఘటలూ ఉన్నాయి. అధికారులు వీరిపై సరైన చర్యలు చేపట్టకపోవటంతో ఇదే బలంగా చేసుకుని వారు యథావిధిగా వ్యాపారాలు నిర్వహిస్తూ మరింతగా దోచుకోవడమే ధ్యేయంగా పెట్రోల్ బంక్ నిర్వాహకులు చేతివాటం చూపుతున్నారు. అధికారుల నామమాత్రపు చర్యలతో దోపిడీలు లెక్కలేనంతగా పెరిగిపోతున్నాయని.. ఎప్పుడైనా కడుపుమండి వీరిపై ఫిర్యాదు చేయాలన్న అధికారులకు సంబంధించిన సరైన సమాచారం లభించకపోవడంతో వినియోగదారుడు నిరుత్సాహంతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పెట్రోల్ బంకుల నిర్వాహకుల చేతివాటానికి అడ్డుకట్ట వేసి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణితో నాయుడుపేటలో ఒక్క పెట్రోల్ మాత్రమే కాదు.. ఏ ఒక్క వ్యాపారుడు భయం, బాధ్యతలతో వ్యాపారాలు నిర్వహించడం లేదన్నది వినియోగదారుల వాదన. ప్రజల నిస్సహాయతను ఆసరాగా తీసుకుని వ్యాపారులు ధనార్జనే ధ్యాయంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని.. అందుకు అధికారులు సహకారం ఉందంటూ విమర్శిస్తున్నారు. నాయుడుపేటలో ఇంతవరకు హాస్పిటల్స్, మందుల దుకాణాలు, హోటళ్లతో పాటు మరి ఏ ఇతర వ్యాపారాలపై తనిఖీలు నిర్వహించిన సంఘటనలు కనిపించడం లేదు. ఇకనైనా అధికారులు స్పదించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గిరిజనులకు ఇంటి పట్టాలు అందించాలి



**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** ఎస్‌బీఆర్‌పురం పంచాయతీ కొత్త చెంచువారి గిరిజన కాలనీలో గత పదేళ్లగా ప్రభుత్వ భూమిని చదును చేసుకొని పూరి గుడిసెలు వేసుకున్నామని.. తమకు ఇంటి పట్టాలు అందించాలని దళిత గిరిజన యానాది సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జయరామయ్య సోమవారం వడమాలపేట తహశీల్దారు సుబ్రహ్మణ్యానికి వినతిపత్రం అందించారు. స్పందించిన తహశీల్దారు స్పందించి కొత్త చెంచువారి ఎస్టీకాలనీలో అర్హులను గుర్తించి ఇంటి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రములో మండల కార్యదర్శి శ్రీనివాసులు, యానాది సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మండల కార్యదర్శి సుబ్రమణ్యం, గ్రామస్థులు వెంకటేష్, ప్రతాప్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేదురుమల్లి జయంతి






**ప్రజాశక్తి-కోట:** కోట మండలంలోని విద్యానగర్ నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళా భవన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని నేదురుమల్లి ఫౌండేషన్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. రామ్‌కుమార్‌రెడ్డితో పాటు ఆయన అభిమానులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మొత్తం 275 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో కొడవలూరు ధనుంజయరెడ్డి, కొడవలూరు భక్తవత్సలరెడ్డి, నాగూర్ రెడ్డి, ఎన్.బి.కె.ఆర్.ఐ.ఎస్.టి. డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, వివిధ విభాగాధిపతులు, ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకష్ణారెడ్డి, మేనేజర్ రామకష్ణారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

**బాలాయపల్లి:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి 87వ జయంతి వేడుకలు ఘనంగా గూడూరు రూరల్ మండలం వెందోటి సౌజన్య రెడ్డి స్కూల్ లో జరిగాయి. ప్రజా సంఘాల నాయకుడు చెన్నూరు మస్తాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివద్ధికి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ఎంతో కషి చేశారని తెలిపారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెందోటి సౌజన్య రెడ్డి స్కూల్ డైరెక్టర్ జయలక్ష్మి , ఉపాధ్యాయులు చెంచమ్మ, కారుణ్య, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు



**ప్రజాశక్తి-వెంకటగిరి:** పట్టణంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టడాలు చేపడుతున్నా.. అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గద్దల మునెయ్య వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి గ్రామ సర్వేనెంబర్ 218లో 74 సెంట్ల భూమి ఆక్రమణలో ఉందన్నారు. వాహనాలు వెళుతున్న దారులను ఆక్రమించి కాంప్లెక్స్ లు కట్టడం జరిగిందన్నారు. అలాగే కుమ్మరిగుంటలోని ప్రభుత్వ భూములను దురాక్రమణ చేస్తున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వ భూముల ఆక్రమణ కట్టడాలను తొలగించి చర్యలు చేపట్టాలని కోరారు.

## వేణుగోపాలసాగర్ బాధితులకు ప్రత్యామ్నాయం చూపాలి



**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** గోపాలకృష్ణాపురం, తొరూరు, పైడిపల్లి, గొల్లపల్లి, నేసనూరు, విద్యుత్ సదాశివపురం, గట్టు, మొగిలమ్మ కాలనీ, మిట్టపల్లూరు తదితర గ్రామాల్లో వేణుగోపాల సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన పేదలకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పుత్తూరులోని ద్రౌపదీదేవి ఆలయం నుంచి ప్రదర్శనగా తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత వ్యవసాయ భూమి లేని మండల పరిధిలోని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలన్నారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. పరిశీలించి తగు న్యాయం చేస్తానని తహశీల్దారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు చేయడం మానుకోండి



**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు హాజరై గుండె సంబంధిత వ్యాధితో నందమూరి తారకరత్న మరణిస్తే దాన్ని రాజకీయం చేయడం నీచ రాజకీయాలకు అద్దం పడుతోందని టిడిపి తిరుపతి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర నారాయణ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తారకరత్న మరణించాడని రెండు రోజుల ముందు ఆస్పత్రి వర్గాలు ప్రకటిస్తే 20 రోజుల కిందటే చనిపోయాడని లక్ష్మీపార్వతి ఆరోపించడం దారుణమన్నారు. అలానే తిరుపతి నగరానికి తూర్పు భాగంలో దాదాపుగా 156 ఎకరాలకు పైగా స్థలాలపై బ్యాన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ విధించడం దుర్మార్గపు చర్యన్నారు. నైనారు మహేష్ యాదవ్, నాగప్రతాప్, జగ్గయ్య, గోవిందాచారి, సురేష్, మురళి, ముని పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ మాతృభాషను ప్రేమించాలి




**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ :** కల్లిబెట్టు ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన 'అ' ఆకారం ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు రమణయ్య , తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ముదిరాజ్‌లను గౌరవించే వారితో ఉంటాం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్(ముత్తరాసి)లను రాష్ట్ర పాలకులు విస్మరించడం దారుణమని, అందుకే ముదిరాజ్‌లను గౌరవించే వారికి మద్దత్తు ఇస్తామని అఖిల భారత ముదిరాజ్ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులు గూడల వెంకటాచలం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. బీసీల్లో నాల్గొవ స్థానంలో ఉన్న ముదిరాజ్‌ల అభివృద్ధిని గాని, వారి సమస్యలను వినడానికి కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఆర్థిక, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నామన్నారు. ఒక్క సత్యవేడు నియోజకవర్గంలో దాదాపుగా 45 వేలకు పైగా జనాబా కలిగి ఉన్నామని, ముదిరాజ్‌లను కేవలం ఓటర్లుగా మాత్రమే పరిగణించడం దారుణం అన్నారు. చట్ట సభల్లో ముదిరాజ్ సమస్యలు వినిపించడానికి అవకాశం ఇచ్చే వారితోనే ప్రయాణం చేస్తామని స్పష్టం చేశారు.

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ప్రజాశక్తి -తొట్టంబేడు:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం నెల్లూరుకు చెందిన హలయ తుల్లా(50) అస్వస్థతకు గురై ఏరియా ఆసుపత్రిలో చేరాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### నేడు యాదవుల వర్తమాన రాజకీయాలపై చర్చ

**ప్రజాశక్తి- తిరుపతి(మంగళం):** తిరుపతి–కరకంబాడి మార్గంలోని గెస్ట్‌లైన్ హోటల్ వేదికగా యాదవుల భవిష్యత్, వర్తమాన, రాజకీయాలపై మంగళవారం చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల్ భారతీయ యాదవ్ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

## సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం




**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** సామాజిక న్యాయం అందించడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమని న్యాయవాది మురుగేషన్‌రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా పుత్తూరు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది మురుగేషన్ రెడ్డి మాట్లాడుతూ పేద, ధనిక అన్న వివక్షత లేకుండా ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. న్యాయ సేవాధికారి సంస్థ బడుగు బలహీన వర్గాలకు, ప్రకృతి వైఫల్యాలకు గురైన వారికి, స్త్రీలకు, పిల్లలకు, మతిస్థిమితం లేని వారికి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, షెడ్యూల్ కులాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం ఉమాశంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వైఎస్ఆర్ బీమా



**ప్రజాశక్తి-పుత్తూరు:** అంత్యక్రియలకు సాయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ బీమా సొమ్మును తక్షణమే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని రామకృష్ణాపురం సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి అన్నారు. సోమవారం పంచాయతీలోని బాలసుబ్రహ్మణ్యం భార్య లక్ష్మమ్మ(43) అనారోగ్యం కారణంగా మృతిచెందడంతో అంత్యక్రియలకు రూ.10 వేలు తక్షణ సాయంగా లక్ష్మమ్మ కుమారుడు హేమంత్‌కుమార్‌కు సర్పంచ్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే బీమా సొమ్ము పూర్తిగా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, వార్డు మెంబర్ హేమంత్, ఏఎన్ఎం తనూజ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ కార్యాలయంలో సీపీయూ చోరీ

**ప్రజాశక్తి-సత్యవేడు:** సత్యవేడు హౌసింగ్ డీఈ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. కార్యాలయంలో ఓ కంప్యూటర్ కు చెందిన సీపీయూను చోరీ చేసిన దొంగలు... అదే స్థానంలో అక్కడే బీరువాలోని పాత సీపీయూను ఉంచి వెళ్లారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ రూమ్ లోని మరో కంప్యూటర్ సీపీయూలో నీళ్ల పోశారు. కార్యాలయ సిబ్బంది సోమవారం ఉదయాన్నే గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. ఏఈ వెంకటసుబ్బయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

**In the Court of the V Additional District Judge of Tirupati**
**E.P.No. 14/2017 in O.S.No. 21/2010**

Between: M/s Margadarsi Chit Fund Pvt. Ltd. Tirupati rep. by its Manager/Foreman ...Decree Holder

and

V.Rajeswar Naidu & Others ...Judgement Debtors

**వేలం ప్రకటన**

పై దావా అమలు మనువు షెడ్యూలును వాది పరం డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **09.03.2023** తేదీన పై కనిన కోర్టు యందు ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల మధ్య బహిరంగ వేలము వేయుదురు సదరు వేలంలో పాల్గొనదలచిన వారు వేలం షెడ్యూలును, షరతులను పై కోర్టుయందు తెలుసుకొనవచ్చును.

**SCHEDULE: ITEM NO.1:** (This property belongs to JD-6 K.R.Viswanathan)

**A-SCHEDULE:** All that piece and parcel of land situated in 18th ward of Tirupati Municipality, Railway Colony Extension, Tirupati Town, Tirupati Urban Mandal, T:iruapti Sub District, Sri Balaji Registration, Ctr Dist. A.P. Tirupati Village accounts Survey No.418/1B measuring 6405 sq.ft (712 sq.yds) or there abouts located within the following boundaries (Near D.N0.18-4-164/C) **East by:** Site Retained by Vendor No.1 (i.e. K.R.Swetha). **West by:** Little angels College compound wall, **North by:** 33 ft wide Road, **South by:** Swetha Residency "A" block. Within the mearurements of East to West: 105 ft. or 32.0131 mts, North to South: 61 feet or 18.608 mts. Admeasuring 6405 sq.ft or 712 sq.yards of vacant site only.

**B-SCHEDULE:** (This property sold by the Vendor No.1 to the purchaser under this deed) Undivided 1/24th undiveided share and interest in the aforesaid premises described in schedule "A" that is on the extent of 29.65 sq.yds in the out of 712 sq.yards of land; and the right to use and enjoy the common areas and amenitites etc., pertaining to the flats in buildings SWETHA RESIDENCY, "B" block aforementioned.

**C-SCHEDULE:** (This property sold by the Vendors No.2 to the purchaser under this deed) 1. All that portion of the building as a semi construction Flat bearing No.304, in the 3rd floor admeasuring plinth area 859 sq.ft, common area 151 sq.ft total 1010 sq.feet (No right in the car parking area) situated in the building known SWETHA RESIDENCY "B" block (Under construction) in the premises described in "A" schedule set out supra located at Railway Colony Extension residential area in survry No.418/1B of Tirupati Town and bounded on the **East:** Flat No.305 (Chandrasekhar), **West:** Open to Sky, **North:** 40 feet road, **South:** Flat No. 303 (R.Krishna Reddy) presently Flat No. 304 fully finished, Document No.4337/2002.

**As per Decree Holder Flat No.304 Value Rs. 10 Lakhs,**
**D.Hr Value: Rs. 10 Lakh, Field Assistant Value: Rs. 26 Lakh**

**ITEM NO.2:** (This property belongs to Respondent No.6/JDR No.6 K.R.Viswanathan)

**A-SCHEDULE:** Chittoor Dist, Sree Balaji Registration District, Chandragiri Sub-District, Tirupati Rural Mandal, Peruru Panchayat area the vacant land situated in No.53, Peruru Village Survey No. 518-1D3, an extent of 1513 square yards bounded on the East by: TTD Quarters compound wall (L.S.Nagar), **West by:** Vidya Nagar Colony Road, **North by:** Palyam Bhaskar Reddy, Mandyam Pattabhirami Reddy site, **South by:** Kaluva, In between this East to West on the southern side: 201 ft or 61.305 meters. East to West on the Northern side: 155 ft or 47.275 meters, North to Sourth on the Eastern side: 78 ft or 23.790 meters, North to South on the Western side: 75 ft or 22.875 meters, Admeasuring 13617 sq.ft or 1513 sq.yards site only.

**B-SCHEDULE:** Undivided share of land proportionate to built up area is an extent of 33.62 sq.yds, in 1513 sq.yds, site only and the right to use and enjoy the common areas and amenities etc., pertaining to the flats in building SANJANA TOWERS, aforementioned. This is not an assigned property. This propertylies in Peruru Panchayat area.

**C-SCHEDULE:** SEMIFINISHED LEVEL FLAT bearing No. 602 in the 6th floor in SANJANA TOWERS having builtup area 1330 sq.ft including (199.5 sq.ft) common area only now being constructed by the promoter and the said SANJANA TOWERSsituated in No. 53, Peruru Village Survey No. 518-1D3 and This is not an assigned property. It lies in Peruru gramapanchayat limits Documents No. 1589/2006

**D.Hr Value: Rs. 5 Lakh, Filed Assistant Value: Rs.15 Lakh**
**Auction Date: 09.03.2023**

**K.RAMESH BABU**, Advocate
D.No.18-8-17A, Sri Sai Nilayam, Madhura Nagar, Tirupati
Mobile: 94400 95932

**IN THE COURT OF SENIOR CIVIL JUDGE PUTTUR**
**L.P. No : 23 / 2022**

**BETWEEN:-**
Gadiraju Lakshmipathi ....Pititioner/Creditor
AND
K. Mohan Raju and another .... Respondents

**NOTICE TO THE RESPONDENT No. 1**

R1.
K. Mohan Raju,
S/o K. Venkatrama Raju,
residing at Door No.5-128, N.G.O's colony,
Puttur town and post, Tirupati Dist.

Please take notice that, the Pititioner field the Creditor Insolvency Petition against you and anotherbefore above Hon'ble court and the above I.P.is posted to 28/03/2023 for your appearance. So, please take notice by way of publication and to be attend on 28/03/2023 at 10.30A.M. before the above Hon'ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of the above Hon'ble court.

Sd/-
N. MURUGESHAN REDDY
ADVOCATE, PUTTUR.

**మహారాజశ్రీ గూడురు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S No : 97 / 2021**

Veluru Santhan Sagar, ....వాది
Vs
1.Veluru Narayana Reddy & another ....ప్రతివాదులు

To
Smt.Varugu Kavitha (D.2) W/o Late Varugu Mahendra Reddy, R/o 5/759/ B.Muthyalamma Temple Street, Sri Kalahasthi Town, Tirupati Dist.

**దావా నోటీసు**

పై దావా షెడ్యూల్ ఆస్తిలో అతని భాగదామాషా కోరుతూ వాది మీమీద దావ దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తేది. 24.03.2023కి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30గ॥లకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజపై మీరు అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
యు. శ్రీనివాసులు రెడ్డి
వాది తరపు న్యాయవాది,సెల్: 9440273358